

# అనగనగా... ఒక కథ

"మనవాడేనే.."

"మీ మొహం- మీ కళ్లు బాలేవు- కేటు రాట్టుట్టు కోయిస్తేగానీ బాగా కనిపించవు...ప్రకాష్ చెప్పాడు"

"నీ మొహం మండ...వాడేనే.. బూడిదరంగు కోటు...ఫేంట్.." గొల్లున నవ్వింది వెంకటలక్ష్మి.

## బంగారు పంజరం

"బూడిదరంగా నా మొహమా వాడు ముక్కుపొడెంరంగు చొక్కాలాగూ...తొడుక్కున్నాడు"

"ఓసి గుడ్డి మొహమా...వాడు ఏ రంగు తొడుక్కున్నాడో నీకు అర్థం కాదే...వయస్సయిపోయి కంటిచూపు పూర్తిగా పోయింది"

"ఆ నా వయస్సయిపోయింది. మీరు 16 ఏళ్ల బాలాకుమారుడు. పట్టపగలు కూడా చెయ్యట్టుకోందే అడుగుతీసి అడుగు వెయ్యలేరుగానీ.."

"ఛప్ నోరుముయ్.. నీ గొంగురుగొంతు ప్రకాశ్‌కి వినిపిస్తే నీకు గురకో...మరేదో నని...హాస్పిటల్‌కి లాక్కుపోయి ఆక్సిజన్ పెట్టిస్తాడు"

"ఆ మిమ్మల్ని రెండో పెళ్లి కొడుకుగా కూడా ముస్తాబు చేస్తాడు"

"వాగుడాపు. వాడు కారు ఎక్కేస్తున్నాడు"

"కారెక్కకుండా మీకు దర్శనం ఇవ్వడానికి నిలబడి ఉంటాడా?"

"వెధవ ఇవ్వాళ కూడా మనల్ని చూడ్డానికి రాలేదు. నన్ను చూడక్కర్లేదు. కన్నతల్లినైనా చూడ్డానికి రావచ్చుగా"

"మీరు మరీను..వాడికస్సలు ఖాళీ ఎక్కడ? పొద్దున్నే ఆపరేషన్. మధ్యాన్నం ఓ ఆపరేషన్. సాయంత్రం ఓ ఆపరేషనూ...రాత్రి ఓ ఆపరేషనూ. వాడి హడావుడి తెల్సుండీ మీరిలా వాణ్ని తప్పట్టుకోవటం ఏంటండీ?"

"సర్లే...వాణ్ని వెనకేసుకు రావడం ఒకటే తెలుసు నీకు!"

"మీకు మాత్రం? వాడు తక్కువేం చేశాడు...మనిద్దరికీ ఇన్ని సదుపాయాలు కలగజేస్తున్నాడు అన్న ఇంగితమైనా ఉందీ? పడకగదిలో ఏసీ పెట్టించాడు. సీడీలు చూసే మిషనూ, పాటలు వినే మిషనూ పెట్టించాడు. నీళ్లగదిలో నీళ్లు ఎవ్వరూ తోలిపి ఇవ్వక్కర్లేకుండా వేన్నీళ్ల కుళాయి, చన్నీళ్ల కుళాయి పెట్టించాడు. కోడల్ని కింద నుంచి పిలవడానికి బెల్లు ఏర్పాటు చేశాడు."

"ఆ బెల్లు వాడు పెట్టకపోయినా సుమతి బంగార్తల్లి రోజూ మందులివ్వాల్సిన టైము, టిఫెనివ్వాల్సిన టైము టిఫెనయ్యాక మందులివ్వాల్సిన టైము...మళ్లీ భోజనం ముందు మందులూ.. ఆ తర్వాత రాత్రి నిద్రమాత్రలూ...నిద్రపోకముందు టానిక్కులూ ఇవన్నీ నువ్ బెల్లు కొడితేనే ఇస్తోందా? నీ కొడుకు చెప్పాడని తెస్తోందా? అది ఆ పిల్ల కల్చరు. సంస్కారం"

"సరే మహానుభావా! నా కొడుకు కన్నా మీ కోడలే గొప్పది"

"ముమ్మాటికీ...ఇదిగో ఉడికిపోయి ఒక్కత్తివీ నడుచుకుంటూ వెళ్లకు. నువ్వెక్కడ పడిపోతావో అని నా భయం. నా చెయ్యి పట్టుకో"

"మీరు లోపలికి రావటానికి చెయ్యాసరా కావాలని ఒప్పుకోవచ్చు కదా...లోపలికి పదండి"

"అంత వేగంగా పరిగెట్టకు. రైలెళ్లిపోతోందా ఏంటి?"

"సరే...నెమ్మదిగానే నడిపిస్తాను రండి!"

* * *

వెంకట్రావు-వెంకటలక్ష్మి బంగారుపంజరంలో ఉన్న ముసలి జంట (వృద్ధ కపోతాలు). కొడుకు ఎఫ్.ఆర్.సి.ఎస్. తల్లీ తండ్రిని రోజుకోసారి పలకరించడానిక్కూడా టైమ్ దొరకదు. కానీ వాళ్ల కోసం మేడ మీద సమస్త సదుపాయాలు ఏర్పాటు చేశాడు. భార్య రాణికి కూడా ప్రతి గంటకి వెళ్లి వాళ్ల అవసరాలు చూసుకోమని చెప్పాడు. రాణి కన్నకూతురులా అత్తమామలను చూసుకొంటున్నది.

కానీ...వెంకటలక్ష్మి-వెంకట్రావులు మాత్రం కొడుకును చూడాలన్న తహతహతో ఉంటారు. వారంలో ఏ మూడురోజులో పొద్దున పూట ఓ అయిదు...పది నిమిషాలు తల్లిదండ్రులకు మొహం చూపిస్తాడు. ఉన్న కాసేపు కూడా అమ్మ నాన్నలనే ప్రేమాభిమానాలు ఒలికించడు. ఒక డాక్టర్ పేషెంట్లను చూడటానికి వచ్చినట్లు "ఈ మందులు వాడుతున్నారా! ఆ టానిక్కు కంటిన్యూ చెయ్యి..అమ్మా నువ్వు ఐడ్రాప్స్ ప్రతి 4 గంటలకి వేసుకో. నాన్నా మీరు బీపీ టాబ్లెట్లు నెగ్లెక్ట్ చేయొద్దు" అంటూ డాక్టర్‌గారిలా హడావుడిగా వెళ్లిపోతాడు.

ఈ మధ్యలో సెల్‌ఫోన్లు మోగడం, వాళ్లతో మాట్లాడటం, వచ్చేస్తున్నానంటూ పరిగెట్టడం...అదీ హడావుడి. కొడుకు వచ్చి వెళ్లాక కొంతసేపు ఊరట. ఆ తర్వాత అయ్యో పాపం! వాడెంత అలిసిపోతున్నాడోనని అనుకొనుట.

కోడల్తో "అమ్మా! వాడన్నం టైముకి తింటున్నాడా! బాగా చిక్కినట్టున్నాడు. అంత అలిసిపోవద్దని చెప్పు" అని కోడలికి లక్ష సూచనలు, సలహాలు ఇస్తుంటారు. రాణి సహజంగానే సహనంగా "మీ అబ్బాయి కాబట్టి మీకలా అనిపిస్తుంది. ఆయన ఎంత పని చేస్తే అంత ఉత్సాహంగా ఉంటారు. మీరేమీ బెంగపడకండి. ఆయన హాస్పిటల్‌కెళ్లినా గంట గంటకీ ఫోన్ చేసి మీ గురించే అడుగుతుంటారు. మనిషెక్కడున్నా మనసు మీ చుట్టూనే ఉంటుంది" కోడలు చెప్పే తియ్యటి కబుర్లు, చల్లటి కబుర్లు ఆ అమ్మాయి మింగించే మందుల కన్నా ఆరోగ్యంగా ఉంచుతాయి వాళ్లిద్దర్నీ.

* * *

ఆత్రేయపురం నుంచి వాళ్ల చేను చేసే రైతుగారు తన మనవడికి ఒంట్లో బాగోలే

"అవునమ్మా...నేను వేసుకోలేదు. ఎందుకంటే మా వాడు...అదే..నీ మొగుడు...పేరెంట్స్ కన్నా పేషెంట్స్‌మీదే ప్రేమ చూపిస్తాడు. మన రైతు మొన్న ఆత్రేయపురం నుంచి రాలేదూ.. ఆయన చెప్పాడు. అందుకే నేను వాడి ప్రేమ కోసం హాస్పిటల్‌లోనైనా నా ముందుంటాడనీ..." రాణీ ఇంకేం వినలేదు.

దని సిటీకి తీసుకొచ్చాడు. వస్తూనే ప్రకాష్ ఇల్లు వెతుక్కుంటూ వచ్చి అతని సాయం అడిగాడు. ప్రకాష్ డాక్టరుగా తనకున్న పరపతినీ పలుకుబడినీ ఉపయోగించి వాళ్లకి వైద్య సదుపాయాలు కలిగించాడు. దాదాపు రెండు రోజులు పూర్తి సమయాన్ని ఆ కుర్రాడి సేవకే వినియోగించాడు. హాస్పిటల్ నుంచి వచ్చేక రెండ్రోజులు అబ్జర్వేషన్ కోసం ఇంట్లోనే ఉంచుకుని వాడికి అన్ని మందులూ తనే స్వయంగా ఇచ్చాడు. ఆ రైతు వెళ్తూన్నప్పుడు...వెంకటరావు దగ్గర ప్రకాష్‌ని దేవుణ్ని చేసి మెచ్చుకుంటూ అంత మంచి, గొప్పకొడుకుని కన్నందుకు ఆ దంపతులని అభినందించాడు.

ఒక డాక్టరుగా అతను చేసిన సేవ, అంతకు మించి ఒక ఆత్మీయుడుగా అతను చూపిన ఆదరణ రైతు వర్ణించి చెప్తూంటే పొంగిపోయారు ముసలి దంపతులు.

కొడుకు తమని అలా అంత ప్రేమగా చూడట్లేదని ఒకింత అసూయ కూడా చెందాడు వెంకటరావు.



★ ★ ★

మధ్యాహ్నం 2 గంటల వేళ అత్తగారు బజర్ నొక్కింది.

ఆదుర్దాగా పైకి పరిగెట్టింది రాణి.

వెంకట్రావుగారు పిల్చినా పలకట్లేదు. కుదిపినా కదలట్లేదు.

రాణి కంగారు పడి భర్తకి ఫోన్ చేసింది.

వెంటనే...తనున్న హాస్పిటల్‌కి తీసుకురమ్మన్నాడు ప్రకాష్. కారు కూడా పంపించాడు.

★ ★ ★

రెండు రాత్రుళ్లు రెండు పగళ్లు నిద్రహారాలు మాని నాన్న దగ్గరే కూచున్నాడు. ఏవేవో సెలైన్లతో ఇంజెక్షన్లూ కలిపి ఇప్పించాడు. మూడో రోజున తండ్రి కోలుకున్నాడు. ఇంటికి తీసుకొచ్చాక పెళ్లానికి లక్ష ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు. రాణి- భర్త చెప్పిన మందులు అక్షరాలా ఫాలో అవుతూ...మావగారికి మందులు అందించడానికి ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ నర్సులా మారింది.

ఆ రోజు సాయంత్రం..పక్కమార్చి కొత్త దుప్పటి పరుస్తుంటే...'దిండు గలేబు' లోంచి ఆయన వాడవల్సిన బీపీ టేబ్లెట్లు గల్లున రాలాయి. ఐదారు రోజులుగా తనిచ్చిన టేబ్లెట్సవి. రాణి షాక్ అయింది. "ఇవి...వేసుకోలేదా"

"అవునమ్మా...నేను వేసుకోలేదు. ఎందుకంటే మా వాడు...అదే..నీ మొగుడు...పేరెంట్స్ కన్నా పేషెంట్స్‌మీదే ప్రేమ చూపిస్తాడు. మన రైతు మొన్న ఆత్రేయపురం నుంచి రాలేదూ.. ఆయన చెప్పాడు. అందుకే నేను వాడి ప్రేమ కోసం హాస్పిటల్‌లోనైనా నా ముందుంటాడనీ..." రాణీ ఇంకేం వినలేదు.

"రెండ్రోజులు రాత్రనక పగలనక వాడు నా దగ్గరే ఉన్నాడు తెల్సా? అది చాలమ్మా" వెంకట్రావు కోడల్తో ఏదో చెప్పుకుపోతున్నాడు.

★ ★ ★

"అవును రాణీ. నాది తప్పే...కావచ్చు. కానీ వాళ్లకి సమస్త భోగాలూ ఏర్పాటు చేశాను. నువ్వు స్వయంగా వాళ్లకి కావల్సినవన్నీ ఏర్పాటు చేస్తున్నావు. ఇంకా వాళ్లకి...?"

"వొద్దు...మీరు మిమ్మల్ని సేఫ్‌సైడ్‌కి లాక్కోవద్దు. వాళ్లు మీ హాస్పిటాల్టీ కాదు మీ ప్రెజన్స్‌ని కోరుకుంటున్నారు. అవునండీ... మీరు ఏసీ రూమ్ ఇచ్చారా బాత్రూంలో గ్రీజర్ ఇచ్చారా స్టీరియో ఇచ్చారా? కలర్ టీవీ ఇచ్చారా..అనేది కాదండీ... దే వాంట్ యువర్ ప్రెజెన్స్. మిమ్మల్ని వాళ్లు చూడాలి! మీరు వాళ్లకి కనిపించాలి!" ఖండితంగా వాదించింది రాణి.

ప్రకాష్ కళ్లల్లో నీళ్లు "రాణీ...నేను...చిన్నప్పుడు అమ్మానాన్నతో ఉండాలని ఎంత ఏడ్చానో తెల్సా? ఐదో క్లాసు నుంచీ హాస్టల్‌లో పడేశారు. ఏడో క్లాస్...సైనిక్ స్కూల్‌లో చేర్పించారు. ఏడిచేను. ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ అన్నారు. గోలెట్టా. వద్దన్నా..మిమ్మల్ని వదల్లేనన్నా. 'నీకు హాస్టలుందిరా. ఏసీ క్లాసురూమ్‌రా' అన్నారు. అలాగే...'అమెరికా వెళ్లరా...అక్కడ నీకు లేని సదుపాయం లేదురా' అని గెంటేశారు. 'అమ్మానాన్న ఉండరు కదా' అని భోరుమన్నాను. నా బాధ ఎవరూ పట్టించుకోలేదు రాణీ"

విలవిలలాడిపోతున్న భర్తని ఓదార్చడం చేతకాలేదు రాణికి.

"నేను మా అమ్మకీ నాన్నకీ టైముకి అన్నం పెట్టే ఏర్పాటు చేశాను. ఏసీ, టీవీ, సౌండ్ సిస్టం...అన్నీ ఎరేంజ్ చేశాను. నా బాధ్యత నేను సక్రమంగా నిర్వర్తించాను. నేనేం లోటు చేస్తున్నాను...చెప్పురాణీ! ఇంతకన్నా దగ్గరగా మెసలడం నాకు రావట్లేదు. నేనేం చేయను?" అతడి కళ్లల్లో నీళ్లు.

రాణికి నోట మాట రావట్లేదు. అతని జుట్టు నిమురుతూ ఓదార్చింది. చివర్లో ఒక్క మాట అందో...అనుకుందో...

"మనకి పుట్టబోయే బిడ్డని మాత్రం డాక్టర్‌గానో, ఇంజనీరుగానో చేయొద్దండీ" కడుపు తడుముకుంది.

*